నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★SUNEDGE MARKETING కంపెనీ యొక్క ఆర్గానిక్ ప్రొడక్ట్స్ డైరెక్ట్ సెల్లింగ్ పద్ధతి లో మార్కెటింగ్ చేయుటకు స్టోర్ ఒనర్స్, ఏరియా డిస్ట్రిబ్యూటర్స్,టీం లీడర్స్ కావలెను. సెల్ :6281277956
NTK-322127

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

కావలెను

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

TO-LET

★కరీంనగర్ రాంనగర్‌లోని వాటర్ ట్యాంక్ ఎదురులో గల 4 రూంలతో కూడిన 3 పోర్షన్‌లు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: సెల్: 6301351451, 7893536645
NTK-316661

శ్రీ మహర్షి మ్యారేజ్ బ్యూరో

★మీ అమ్మాయి/అబ్బాయికి పెళ్లి సంబంధం కోసం వెతుకుతున్నారా..? అన్ని కులాల వారికి పెళ్లి సంబంధాలు కుదుర్చబడును. సంప్ర: శ్రీ మహర్షి మ్యారేజ్ బ్యూరో అయ్యప్ప గుడి వెనుక. పెద్దపల్లి. సెల్: 98481 72828.
NTK-322184

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

షాపు అమ్మబడును

★కరీంనగర్ మంకమ్మతోట మేన్‌రోడ్‌లో వున్న రూప క్లాత్ సెంటర్ 15 లక్షలు విలువ చేసే గల మెటిరీయల్, ఫర్నీచర్ 5 లక్షలకే అమ్మబడును. సెల్: 99498 66693.
NTK-316659

NAME OF CHANGE

★Eppakayala Srinivasu S/o Thirupathi H.No. 1-2-105/A, Ambikanagar, Sircilla Town, Rajanna Sircilla Dist. TS, have my Name changed Eppakayala Srinivas S/o Thirupathi.
NTK-316581

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మోసపోతే గోసపడుతం

సీఎం కేసీఆరే రాష్ట్రానికి శ్రీరామ రక్ష ● చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి
వేములవాడలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్



గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

వేములవాడ, అక్టోబర్ 7: 'అది చేస్తాం.. ఇది చేస్తామంటూ వస్తున్న కాంగ్రెస్‌తో రాష్ట్రానికి ఒరిగేదేం లేదు. ఈ ప్రాంతాన్ని ఏండ్లకేండ్లు పాలించినా చేసిందేమీ లేదు. ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంతే. ఏ ఒక్క పనీ చేయడం లేదు. ఈ రెండు పార్టీలతో తెలంగాణకు ప్రమాదం. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మితే మోసపోతం. గోసపడుతం' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ ధ్వజమెత్తారు. ఆ రెండు పార్టీలకు ప్రజలను నిండా ముంచుడు తప్ప మరేం చేతగాదని, వాళ్ల నమ్మి మోసపోవద్దని సూచించారు. కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడలో చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వేములవాడ పట్టణం, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లోని లబ్ధిదారులకు బీసీ బంధు, గృహలక్ష్మి పట్టాలు, క్రీడా సామగ్రి, దివ్యాంగులకు బైక్‌లను ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి అందజేశారు. అలాగే కోనాయపల్లి శివారులో డబుల్ బెడ్రూం ఇండ్లకు భూమిపూజ చేశారు. అనంతరం వినోద్‌కుమార్ మాట్లాడారు. రాబోయే అరవై రోజులు కార్యకర్తలకు చాలా కీలకమని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ వచ్చి కేసీఆర్ మీద, ఆయన కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తాయని, ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తాయని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నాడు రాష్ట్రం ఏర్పడితే రైతులకు కరెంట్ ఉండదని, తెలంగాణ గోస పడుతుందని కాంగ్రెస్ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలను స్వరాష్ట్రంలో పటాపంచలు చేశామని, రాష్ట్ర రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చి ఆయన మాటలు తప్పు అని నిరూపించామని స్పష్టం చేశారు. సమైక్య పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉండేదని, కరెంటు కోసం అర్ధరాత్రి బాయిల కాడ పడుకునేటోళ్లని, ఇప్పుడా ఆ పరిస్థితి లేదని, ఇదంతా సీఎం కేసీఆర్ ఘనతేనని చెప్పారు. ఈ విషయంపై మనం గ్రామాల్లో చర్చించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణలో రైతులకు ఒరిగేదేం లేదన్నారు. సీఎం వ్యవసాయాన్ని పండుగలా మార్చారని, ఎత్తిపోతల పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని కొనియాడారు. కరీంనగర్ నుంచి ఇక్కడికి వస్తుండగా మధ్యలో మిడ్‌మానేరును చూస్తే కండ్ల ముందు గతం తిరిగిందని, అక్కడ ఒకప్పుడు ఇసుక తప్ప చుక్కనీరు ఉండేది కాదని, కానీ కేసీఆర్ పుణ్యమా అని బ్రిడ్జిపై నుంచి ప్రాజెక్టును చూస్తుంటే నిండుగా నీళ్లతో ఉందని హర్షం వ్యక్తం చేశారు. రమేశ్‌బాబు గుడిచెరువులో 365 రోజులు నీరు ఉండాలని సంకెపల్లి నుంచి పైప్ లైన్ వేయించారని చెప్పారు. రాజన్న ఆలయాన్ని 32 ఎకరాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మల్కపేట రిజర్వాయర్‌ను త్వరలోనే సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభిస్తారని, జలాశయానికి చెన్నమనేని రాజేశ్వర్‌రావు పేరు పెట్టినట్లు చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, బండ మల్లేశం, జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏశ వాణి, వైస్ ఎంపీపీ ఆర్‌సీ రావు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినోద్‌కుమార్

ప్రతిపక్షాల మాటలకు ఆగం కావద్దు

వేములవాడను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశా. వేములవాడ పట్టణ, వేములవాడ అర్బన్, రూరల్ మండలాల్లో కులసంఘాల భవనాలకు 2.24 కోట్లు మంజూరు చేయించుకొని పట్టాలు ఇస్తున్నాం. చాలెంజ్ చేసి చెబుతున్నా. వేములవాడ చరిత్రలో ఇంత అభివృద్ధి ఎవరూ చేయలేదు. వందల కోట్ల కార్యక్రమాలను నాకు ఇచ్చిన, ఈ ప్రాంతానికి 4800 ఇండ్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ నా ప్రత్యేక కృతజ్ఞతలు. గత పాలకులు భూ కబ్జాలు, అన్యాయాలు తప్ప అభివృద్ధి చేయలేదు. రాజన్న ఆశీస్సులతో సీఎం కేసీఆర్ బాగుండాలి. వందేళ్లు బతకాలి. ప్రతిపక్షాలు మాటలకు ఆగం కావద్దు. తెలంగాణకు సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలి. మీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలి.

- చెన్నమనేని రమేశ్‌బాబు,
వేములవాడ ఎమ్మెల్యే

మూడోసారి కేసీఆర్‌ను గెలిపించాలి

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సంక్రాంతికి గంగిరెద్దులు వచ్చినట్లు ఎన్నికలు వస్తున్నయనగానే ప్రతిపక్షాలు గ్రామాలమీదపడుతయి. అది చేస్తాం.. ఇది చేస్తాం అని అంటరు. వారు ఏండ్లకేండ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించి చేసిందేమిటో ప్రజలే ఆలోచించాలి. ఇప్పుడు వారు చెప్పిన మాటలు నమ్మితే మోసపోతం. రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్‌ను గెలిపించాలి. నాకు ఒక సారి అవకాశం ఇచ్చి, ఆశీర్వదించండి. మీ బిడ్డగా స్థానికంగానే ఉంటూ సేవ చేస్తా.

- చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేములవాడ
బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

పేదింటికి అండగా సర్కారు

చెక్కుతో చీరను కానుకగా అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో భరోసా
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
- లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి, అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వం పేదింటికి అండగా నిలుస్తున్నదని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆడబిడ్డల పెండ్లి కోసం భరోసానిస్తున్నదని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. శనివారం రాత్రి మెట్‌పల్లి పట్టణంలోని ఆయన నివాసంలో మెట్‌పల్లి పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను,తన కానుకగా చీరను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు అడుగకపోయిన పేదకుటుంబం లో ఆడబిడ్డ పెండ్లి కోసం తల్లి దండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం త రపున ఆ కుటుంబానికి ఆర్థికంగా సాయం అందించి ఉపశమనం కలిగించేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని, ఒక్కో ఆడబిడ్డ పెండ్లి కోసం ప్రభుత్వ కానుకగా ₹1,00,116 చొప్పున ఇస్తున్నారని పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన 52 మందికి, మెట్‌పల్లి మండలంలో 29 మందికి కలిపి ₹81,09,300 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ, మండల శాఖ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్‌రావులు పాల్గొన్నారు.

21 రోజులు.. రూ.1.68 కోట్లు

- రాజన్న హుండీ ఆదాయంలో రికార్డు

హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది

వేములవాడ టౌన్, అక్టోబర్ 7: వేములవాడ రాజన్న హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో వచ్చింది. 21 రోజుల్లోనే రూ.కోటి 68 లక్షల 19,763 సమకూరినట్లు ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. శనివారం ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన లెక్కింపులో 242 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం, 13 కిలోల 640 గ్రాముల వెండి సమకూరినట్లు చెప్పారు. హుండీ లెక్కింపులో ఏఈవోలు సంకెపల్లి హరికిషన్, జయకుమారి, ప్రతాప నవీన్, కరీంనగర్ ఏసీ కార్యాలయం అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. కాగా, రాజన్న దత్తత ఆలయమైన నాంపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.8,02,000 సమకూరింది. బంగారం ఒక గ్రాము 900 మిల్లీగ్రాములు, వెండి 500 గ్రాముల 500 మిల్లీగ్రాములు సమ కూరినట్లు అధికారులు వెల్లడించారు.